అఖండ దీపం ప్రారంభం

అల్వాల్‌లోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అఖండ ధీపాన్ని భక్తులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజ సంజయ్ గోపాల్ సైన్చార్, రఘు పంతులు, సురేందర్‌రెడ్డి, శివ రామ కృష్ణ, రామచంద్రరావు, రామా రావు, రామ్, నరేశ్ పాల్గొన్నారు.

– మల్కాజిగిరి, ఫిబ్రవరి 24

రేపటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

కీసర, ఫిబ్రవరి 24: కీసర మండలం చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శ్రీ చీర్యాల గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వేడుకలను ఈనెల 26 నుంచి మార్చి 1 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్, ఆలయ ధర్మకర్త శ్రీహరిగౌడ్ తెలిపారు. చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వెనుకభాగంగా నిర్మించిన మల్లికార్జునస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందన్నారు.

అన్ని రంగాల్లో 'ఉప్పల్'ను అభివృద్ధి చేస్తా..

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

చర్లపల్లి, ఫిబ్రవరి 24: ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌లో రూ.40లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, ఓక్ వ్యాలీ స్కూల్ నుంచి అంజన క్లాసిక్ వరకు సుమారు రూ.64లక్షలతో సీసీ రోడ్డు పనులు, ఏఎస్‌రావునగర్‌లో సుమారు రూ.51లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి, ఏఈ కీర్తితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు డివిజన్‌లలో ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్ల నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. డ్రైనేజీ, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు బాల్‌రాజు, శేర్ మణెమ్మ, వీఎస్.బోస్, రహీం, మురళిపంతులు, సుదర్శన్‌రెడ్డి, స్వామి, గిరి, నాగు, నాగరాజు, కృష్ణ, నవీన్‌గౌడ్, సదానందం,కాలనీవాసులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరిషాసోమశేఖర్‌రెడ్డి

కీసరగుట్ట బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం..

ఏర్పాట్లు పరిశీలించిన ఆర్డీవో.. భక్తులకు వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశం

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, ఏసీపీ, సీఐలు

కీసర, ఫిబ్రవరి 24: వచ్చే నెలలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభోపేతంగా నిర్వహిస్తామని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కీసరగుట్టలో శనివారం కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, ఏసీపీ నరేశ్‌రెడ్డి, సీఐ వెంకటయ్య,ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఈఓ నరేందర్‌తో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి కీసరగుట్టలో జరుగుతున్న జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కీసరగుట్టకు విచ్చేసే భక్తులు స్వామివారి దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు, బారికేడ్లను ఆయన పరిశీలించారు. అనంతరం అధికారులు, కీసరగుట్ట ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కలెక్టర్ గౌతమ్‌కుమార్ ఆదేశాలతో జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేస్తున్నామన్నారు. ధర్మదర్శనం, శీఘ్రదర్శనం, వీఐపీ, అభిషేకాల కోసం ఏర్పాటు చేసే క్యూలైన్లలో వసతులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత పరామర్శ

రామంతాపూర్‌లోని ఎస్‌వీఎం గ్రాండ్ హోటల్‌లో జర్నలిస్టు రవికాంత్‌రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

– ఉప్పల్, ఫిబ్రవరి 24

గుర్రపు డెక్క తొలగింపు పనులు పూర్తి చేయాలి

ఉప్పల్, ఫిబ్రవరి 24: దోమల వ్యాప్తిని నివారించడానికి చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు పనులు సత్వరం పూర్తిచేయాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ సూచించారు. నాచారం పటేల్‌కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులను శనివారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే హెచ్ ఎంటీనగర్ చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఎంటమాలజీ రజని, సూపర్‌వైజర్ నరసింహ, నేతలు సాయిజెన్ శేఖర్, బుచ్చన్నగౌడ్, హరిప్రసాద్, జహంగీర్, హాజీ షేక్, అమీర్, సంతోష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శాంతి

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

కాప్రా, ఫిబ్రవరి 24: ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాప్రా తహసీల్దార్ సుచరిత హెచ్చరించారు. కాప్రా తహసీల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పది రోజులుగా ప్రభుత్వస్థలాల్లో చేపట్టిన 50కి పైగా అక్రమ నిర్మాణాలను కూల్చివేశామన్నారు. ఆక్రమణకు పాల్పడేవారిపై పీడీ యాక్టు కింద కేసులు పెడ్తామని, ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. కాప్రా మహ్మదీయకాలనీకి సమీపంలోని సర్వేనంబర్ 510లోని స్థలాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు.

అభివృద్ధి కోసం కృషి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 24: అభివృద్ధి కోసం కృషి చేస్తామని బీజేపీ నేషనల్ ఇన్‌చార్జి, ఉమెన్స్ పాలిటిక్స్ అండ్ రీసెర్చ్‌ర్ కరుణగోపాల్ అన్నారు. శనివారం మల్కాజిగిరి డివిజన్ నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మహిళలు, యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లయన్ కుప్పు స్వామి, లయన్ విజయ్‌కుమార్, లయన్ రాజా రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

నిరుపేదకు అండగా ఎమ్మెల్యే మర్రి

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 24 : నిరుపేదలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ ఆర్కేపురానికి చెందిన డి.సాయి ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం తన కార్యాలయంకు పిలిపించి చెరుకు రసాన్ని తీసే యంత్రాన్ని అందజేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

ఛత్రపతి శివాజీకి నివాళి

రామంతాపూర్,ఫిబ్రవరి 24: విజయ సంకల్ప యాత్రలో భాగంగా బీజేపీ నాయకులు రామంతాపూర్ ప్రధాన రహదారిలో ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి మధ్యప్రదేశ్ బీజేపీ ఇన్‌చార్జి మురళీధర్‌రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు హరీశ్‌రెడ్డి , రాష్ట్ర నాయకులు చాడా సురేశ్‌రెడ్డి యువనాయకులు వీరేందర్‌గౌడ్,తిండేరు హనుమంతారావులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విజయ సంకల్పయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి,రామంతాపూర్ కార్పొరేటర్లు శ్రీవాణి, కక్కిరేణి చేతన తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మురళీధర్‌రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మేడ్చల్, ఫిబ్రవరి 24 : మూడుచింతపల్లి మండల పరిధిలోని కేశవపరం గ్రామ వ్యవసాయ కనెక్షన్లకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు ఆలియాబాద్ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్దెమర్రి 11కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల దృష్ట్యా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ కోత విధిస్తున్నామన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన నేతలు ..

వ్యవసాయశాఖామంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తుమ్మల నాగేశ్వర్‌రావును శనివారం కాంగ్రెస్‌పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నాయకులు డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం రవికుమార్, బంది రాజశేఖర్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, టోని, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

– ఉప్పల్, ఫిబ్రవరి 24

నాగారాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..

కీసర, ఫిబ్రవరి 24:నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలో శనివారం రూ.1కోటి 6లక్షల 50వేలతో వివిధ అభివృద్ధి పనులకు చైర్మన్ శంకుస్థాపన చేశారు. రాంపల్లిలో రూ.21.50లక్షలతో అంగన్‌వాడీ భవనం, రాంపల్లిలో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు రూ.31.50లక్షలు,రాజ్‌సుఖ్‌నగర్‌లో రూ.21.60లక్షలతో అంగన్‌వాడీ భవనం, నాగారంలోని టీచర్స్ కాలనీ, వేంకటేశ్వరకాలనీల్లో రూ.32.00లక్షలతో అభివృద్ధి పనులనను ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ జి. రాజేందర్‌కుమార్, వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, కౌన్సిలర్లు సరిత, నాగేశ్‌గౌడ్, కళావతి, ప్రియాంక, రేణుక, శ్రీనివాస్, డీఈఈ సుదర్శనం, రాఘు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

తాగునీరు,భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

చర్లపల్లి, ఫిబ్రవరి 24: చర్లపల్లి డివిజన్ పరిధిలో తాగునీటి, భూగర్భ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో జలమండలి డీజీఎం సతీష్, ఏఈ రోహిత్‌తో కలిసి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, డివిజన్ పరిధిలోని డెక్కన్ కాలనీ, కుషాయిగూడ, శ్రీగణేశ్ కాలనీ, ఐజీ కాలనీ, నేతాజీనగర్ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని ఆమె సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న మ్యాన్‌హోల్స్‌ను గుర్తించి నూతన మ్యాన్‌హోల్స్‌ను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, బోర్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జలమండలి సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ విజయ సంకల్ప యాత్రకు రైల్వే గేటు వద్ద బ్రేక్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 24: బీజేపీ విజయ సంకల్ప యాత్రకు నేరేడ్‌మెట్(వాజ్‌పేయినగర్) రైల్వే గేటు మూసి వేయడంతో యాత్రకు బ్రేక్ పడింది. శనివారం సాయంత్రం బీజేపీ ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర మౌలాలికి చేరింది. అక్కడి నుంచి ఆనందబాగ్, సఫిల్‌గూడ, వినాయక్‌నగర్, నేరేడ్‌మెట్, కేశవనగర్ మీదుగా సాగింది. యాత్ర వాహనాలు నేరేడ్‌మెట్ రైల్వే గేటు వద్దకు రాత్రి ఎనిమిదికి చేరింది. అప్పటికే రైల్వే గేటు మూసి వేయడంతో వాహనాలన్నీ ఒక్కసారిగా ఆగిపోయాయి. బీజేపీ వాహనాలతో పాలు ఆర్టీసీ బస్‌లు, ఇరత వాహనాలు రావడంతో ట్రాఫిక్ జామ్ అయింది. పది సంవత్సరాలుగా నేరేడ్‌మెట్(వాజ్‌పేయినగర్) రైల్వే గేటు వద్ద ఆర్‌యూబీ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేక పోవడంతో వాహనదారులు కేంద్ర ప్రభుత్వపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ సంకల్ప యాత్రలో జాతీయ నాయకుడు మురళీధర్‌రావు, మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరీశ్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కీసర, ఫిబ్రవరి 24: కీసరలో బొడుసు కొమురమ్మ అనారోగ్యంతో శనివారం మృతిచెందింది. వారి కుటుంబీకులను కలిసి మృత దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి ఆ కుటుంబానికి బీఆర్ఎస్ నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ రూ.10వేలు, బెలిదే రమేశ్‌గుప్త రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగయ్యయాదవ్, రమేశ్ యాదవ్, వెంకటేశ్ యాదవ్, నర్సింహయాదవ్ పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి..

ఘట్‌కేసర్,ఫిబ్రవరి24:పోచారం మున్సిపాలిటీ ఆర్‌జీకేలో నివాసం ఉంటున్న కిడ్నీ బాధితుడు, జర్నలిస్టు సంజయ్ కుమార్‌కు స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దాతలు రాజేష్,సత్యనారాయణ, పద్మారావు,యాదగిరి శనివారం రూ.25 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

సీఎంఆర్ ఈసీలో నెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

మేడ్చల్, ఫిబ్రవరి 24 : గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జేన్‌టీయూ హెచ్ ఆల్ ఇండియా నెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక జేఎన్‌టీయూ హెచ్ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి దిలీప్ కుమార్, రాష్ట్ర నెట్‌బాల్ కార్యదర్శి సోమేశ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, కార్యదర్శి శ్రీశైలం రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, హెచ్‌వోడీ డాక్టర్ కేవీ రెడ్డి, సీఎంఆర్ఈసీ పీడీ రాజేశ్ గౌడ్, జేఎన్‌టీయూహెచ్ పీడీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నాలా పూడికతీత పనులు పూర్తి చేస్తాం..

ఉప్పల్, ఫిబ్రవరి 24: వర్షాకాలంలోగా నాలా పూడికతీత పనులు పూర్తిచేస్తామని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని ఇరిగేషన్ నాలా పూడికతీత పనులను శనివారం కార్పొరేటర్ పరిశీలించి మాట్లాడుతూ.. వరదనీరు సాఫీగా వెళ్లేవిధంగా నాలా పూడిక పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఏఈ రాజ్‌కుమార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ కేదార్, నేతలు ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, జగన్ ,బాలు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం ..

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 24: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాయంలో మచ్చ బొల్లారం డివిజన్ సామల లక్ష్మీనగర్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ సీసీ రోడ్లు, ఆధునిక డ్రైనేజీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అధికారులతో సర్వే చేయించి నివేదికలు ప్రభుత్వానికి అందజేస్తామని, నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధిపనులను ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జీకే హన్మంతరావు, ప్రసాద్, రాకేష్‌కుమార్, మల్లేష్ యాదవ్, నామదాసు, తరుపతిరావు, ధర్మారావు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సామల లక్ష్మీనగర్ కాలనీవాసులు

మైనార్టీ క్రిస్టియన్లకు అండగా ఉంటాం..

మైనార్టీ క్రిస్టియన్లకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో క్యాథలిక్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్, ఆల్ మల్కాజిగిరి పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డిని కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాథలిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జాన్‌బాస్కో, ప్రధాన కార్యదర్శి లియో లెవీస్, ప్రకాశం, దేవిడ్, జోసెఫ్ డేవిడ్, లియోనార్డ్, మహేశ్, ఆర్‌జే మోహన్, బిషప్ ఆనంద్, పాస్టర్ నహుం, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరుచోట్ల ఇద్దరు అదృశ్యం

కంది విఠల్, వెంకటయ్య (ఫైల్)

మల్కాజిగిరి, ఫిబ్రవరి 24: వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆనంద్‌బాగల్‌కు చెందిన కంది విఠల్ (42) కారు డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. శుక్రవారం ఇంట్లో చెప్పకుండా విఠల్ బయటకు వెళ్లాడు. రాత్రికి ఇంటికి రాలేదు. ఆయన కోసం కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరక లేదు. దీంతో భార్య సుజాత పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మౌలాలి భరత్‌నగర్‌కు చెందిన వెంకటయ్య(56), కూలీ పనులు చేస్తుంటాడు. శుక్రవారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద తండాకు వెళ్తున్నానని కుమారుడు సాయికుమార్‌కు ఫోన్‌లో తెలిపాడు. అయితే వెంకటయ్య సొంత ఊరుకు చేరలేదు. దీంతో కుంటుంబ సభ్యులు ఆయన కోసం వెతికినా ఆచూకీ దొరక లేదు. కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో సైన్స్‌ఫెయిర్

కీసర మండలం రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం సైన్స్‌ఫెయిర్‌ను నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల ఎగ్జిబిట్స్‌ను తయారు చేసి ప్రదర్శించారు. పాఠశాల చైర్మన్ హరిశ్చంద్రప్రసాద్ , ప్రిన్సిపాల్ డాక్టర్ సుచరితరాయ్, అకాడమిక్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమోద్‌శామ్ జోయిస్ పాల్గొన్నారు.

– కీసర, ఫిబ్రవరి 24

ఆరోగ్య ఉప కేంద్రానికి ఫర్నిచర్ విరాళం

మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి ఈశ్వర చంద్ర ఫౌండేషన్ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ రూ. 1 లక్ష విలువ గల ఫర్నిచర్‌ను శనివారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు భగవాన్ దాస్, సత్తిరెడ్డి, గోపాల్, మురళి గౌడ్, ఏఎన్ఎం లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

– మేడ్చల్ రూరల్, ఫిబ్రవరి 24

లక్ష్య సాధన కోసం విద్యార్థులు శ్రమించాలి

మేడ్చల్, ఫిబ్రవరి 24: లక్ష్య సాధన కోసం విద్యార్థులు శ్రమించాలని జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం అక్విలా 2024 పేరుతో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా కళాశాల స్థాయిలోనే అన్ని నైపుణ్యాలనుఅభివృద్ధి చేసుకొని, లక్ష్య సాధన దిశగా సాగిపోవాలన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న మైక్రోసాఫ్ట్ మేనేజర్ లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదవడంపై అభిరుచి పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రోజమ్మ స్మారక జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రొఫెసర్ ఎంఎల్ సాయికుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బాలారెడ్డి, కార్యదర్శి టీపీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, అకాడమిక్ డైరెక్టర్ సరోజారెడ్డి, ఏడీ అనురాగ్ రెడ్డి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి, అడాకమిక్ డీన్ లక్ష్మీదేవి, టీపీవో శ్రీకాంత్, పీఆర్వో సుధాకర్ పాల్గొన్నారు.



ప్రొఫెసర్ సాయికుమార్‌కు రోజమ్మ స్మారక జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేస్తున్న రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, తదితరులు

శ్రీవారికి ప్రత్యేక అలంకరణ

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 24: ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శ్రీవారికి శనివారం పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీవారికి చెరుకుతో ప్రత్యేక అలంకరణ చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణాచార్యులు తెలిపారు. ఉదయం నుంచే నియోజకవర్గంలోని ఆనంద్‌బాగ్, నేరేడ్‌మెట్, గౌతంనగర్, వినాయకనగర